మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

## హిమాచల్‌లో 4 సీట్లూ బీజేపీవే

- మండీలో కంగన విజయం



కంగనా రనౌత్

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లోని నాలుగు లోక్‌సభ స్థానాలను బీజేపీ మరోసారి క్లీన్ స్వీప్ చేసింది. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వరుసగా ఐదోసారి హమీర్‌పూర్ లోక్‌సభ నుంచి విజయం సాధించారు. 2009లో ఇక్కడ మూడు సీట్లు గెల్చుకున్న బీజేపీ, 2014, 2019 ఎన్నికల్లో నాలుగు సీట్లను గెల్చుకుని క్లీన్ స్వీప్ చేసింది. బాలీవుడ్ నటి కంగనా రనౌత్, రాజీవ్ భరద్వాజ్ తొలిసారిగా మండీ, కంగ్రా సీట్లలో విజయం సాధించి పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ కాశ్యప్ సిమ్లాలో విజయం సాధించారు. అయితే ఐదు సీట్లలో బీజేపీ విజయం సాధించినప్పటికీ 2019తో పోలిస్తే ఓటింగ్ శాతం 69.71 నుంచి 56.44కు తగ్గగా, కాంగ్రెస్ ఓటు శాతం 23.53 నుంచి 41.67కు పెరిగింది. కాగా, లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆరు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ నాలుగు, బీజేపీ రెండు గెల్చుకున్నాయి. రాజ్యసభ ఎన్నికలలో బీజేపీకి అనుకూలంగా ఓటేశారన్న ఆరోపణతో ఆరుగురు కాంగ్రెస్ ఎంఎల్‌ఏలపై బహిష్కరణ వేటు వేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది.

## పిన్న వయసు ఎంపీలుగా ఎస్పీ యువ నేతలు!

- అత్యధిక వయసు కలిగిన ఎంపీగా బాలు!

న్యూఢిల్లీ, జూన్ 4: సమాజ్‌వాదీ పార్టీకి చెందిన పుష్పేంద్ర సరోజ్, ప్రియా సరోజ్ తాజా లోక్‌సభకు ఎన్నికైన పిన్న వయస్కులుగా నిలవనున్నారు! వీరిద్దరి వయసు 25 ఏండ్లు. పుష్పేంద్ర కౌశంబి నియోజక వర్గం నుంచి, ప్రియా సరోజ్ మచ్‌లీశహర్ నుంచి పోటీ చేశారు. పుష్పేంద్ర ఇప్పటికే విజయం సాధించగా, ప్రియా సరోజ్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. మరో వైపు డీఎంకే సీనియర్ నాయకుడు టీఆర్ బాలు(82) 3.89 లక్షల ఓట్ల ఆధిక్యతలో ఉన్నారు. ఆయన గెలిస్తే అత్యధిక వయస్సు కలిగిన ఎంపీగా రికార్డు సృష్టించనున్నారు.

## ఢిల్లీలో బీజేపీ క్లీన్‌స్వీప్

- 7కు 7 నియోజకవర్గాల్లో విజయం
- సుష్మా స్వరాజ్ కూతురు బన్సూరి గెలుపు



బన్సూరి

న్యూఢిల్లీ, జూన్ 4: దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. ఏడు నియోజకవర్గాలకు గానూ ఏడింటినీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ కలిసి పోటీ చేసినా బీజేపీకి అడ్డకట్ట వేయలేకపోయాయి. 2014, 2019 ఎన్నికల్లోనూ ఢిల్లీలోని ఏడు స్థానాలను దక్కించుకున్న బీజేపీ ఈసారి కూడా అవే ఫలితాలను పునరావృతం చేసింది. కొత్త అభ్యర్థులతో రంగంలోకి దింపి విజయాన్ని అందుకుంది. అయితే, గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి బీజేపీ అభ్యర్థుల మెజారిటీలు మాత్రం భారీగా తగ్గాయి. న్యూఢిల్లీ స్థానం నుంచి సుష్మా స్వరాజ్ కూతురు, బీజేపీ అభ్యర్థి బన్సూరి స్వరాజ్ 78 వేల మెజారిటీతో ఆప్ అభ్యర్థి సోమ్‌నాథ్ భారతిపై విజయం సాధించారు. ఈశాన్య ఢిల్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జేఎన్‌యూ విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు కన్హయ్య కుమార్‌పై బీజేపీ అభ్యర్థి మనోజ్ తివారి 1.38 లక్షల మెజారిటీతో గెలుపొందారు. కాగా, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు సానుభూతి ఎన్నికల్లో కనిపించలేదు. ఆయన జైలు నుంచి అనుమతి తీసుకొని వచ్చి ప్రచారం చేసిన తన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోలేకపోయారు.

## ఇండియా కూటమిదే నైతిక విజయం

### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



హైదరాబాద్, జూన్ 3 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ హవాతో 400పైగా సీట్లు సాధిస్తామని ధీమాతో ఉన్న వారికి దేశ ప్రజలు గట్టి గుణపాఠాన్ని నేర్పించారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూటమి కళ్లెం వేసే స్థాయిలో సీట్లు సాధించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ ఫలితాలు ఇండియా కూటమి నైతిక విజయమని, ఎన్డీఏ కూటమి అపజయంగా తాను భావిస్తున్నట్టు తెలిపారు. వైసీపీ తక్కువ సీట్లకు పరిమితం కావడం జగన్మోహన్‌రెడ్డి నియంతృత్వ పోకడ, అహంకార వైఖరికి నిదర్శనమని చెప్పారు.

**చంద్రబాబు 'ఇండియా'లో చేరాలి: కూనంనేని**

టీడీపీ అధినేత చంద్రబాబు ఇండియా కూటమిలో చేరాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణలో కమ్యూనిస్టులకు బలం ఉన్న చోట కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ జిమ్మిక్కులు పని చేయలేదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు.

# మళ్లీ సంకీర్ణ శకం

- దేశంలో ఇప్పటి వరకు 32 ఏండ్లు సంకీర్ణ ప్రభుత్వాలు
- పదేండ్ల తర్వాత మళ్లీ తలెత్తిన ఆనాటి పరిస్థితులు
- ఒంటరిగా మ్యాజిక్ ఫిగర్ అందుకోని బీజేపీ
- ప్రాంతీయ పార్టీల మద్దతుపై ఆధారపడిన జాతీయ పార్టీ



ఎన్డీఏ కూటమి



ఇండియా కూటమి

న్యూఢిల్లీ, జూన్ 4: దేశంలో మళ్లీ సంకీర్ణ ప్రభుత్వ శకం మొదలైంది. పదేండ్ల కిందటి రాజకీయ పరిస్థితులు మళ్లీ పునరావృతమయ్యాయి. అలకలు, బుజ్జగింపులు, అవిశ్వాసాలు, అధికార మార్పిడులు మళ్లీ మొదలయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. 2014, 2019లో ఎన్డీఏ కూటమిగా అధికారంలోకి వచ్చినప్పటికీ ఒంటరిగానే అధికారం చేపట్టడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్‌ను బీజేపీ దక్కించుకుంది. పేరుకు ఎన్డీయేగా అధికారంలో ఉన్నా బీజేపీకి ఇతర పార్టీలపై ఆధారపడాల్సిన అవసరం పడలేదు. ఇప్పుడు మాత్రం సీన్ మారింది. బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌కు 31 సీట్ల దూరంలో.. 241 వద్దనే నిలిచిపోయింది. దీంతో అధికారంలోకి రావడానికి, ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు ప్రాంతీయ పార్టీలపై బీజేపీ ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది.

**3 దశాబ్దాల పాటు సంకీర్ణ ప్రభుత్వాలు**

మన దేశంలో సంకీర్ణ ప్రభుత్వాలు కొత్త కాదు. 1951లో మొదటి ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు 73 ఏండ్లలో 32 ఏండ్ల పాటు దేశంలో పార్టీలు కూటమిగా ఏర్పడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. 1977లో ఇందిరా గాంధీ ప్రకటించిన ఎమర్జెన్సీ ముగిసిన తర్వాత భారతీయ జనసంఘ్ నేతృత్వంలో 11 పార్టీలు కలిపి జనతా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఈ ప్రభుత్వం 1979 వరకు కొనసాగింది. ఆ తర్వాత కాంగ్రెస్ మద్దతుతో చరణ్ సింగ్ ప్రధాని అయ్యారు. 2014లో బీజేపీ అధికారంలోకి రాకముందు కూడా 2004 నుంచి 2014 రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వమే దేశాన్ని పాలించింది. 2014లో 282 సీట్లతో, 2019లో 303 సీట్లతో మోదీ సారథ్యంలో ఇతర పార్టీల మద్దతుతో పని లేకుండా బీజేపీ అధికారం చేపట్టింది.

**ఆ ఇద్దరి మద్దతే ఆధారం**

ప్రసుతం బీజేపీ అధికారం చేపట్టాలంటే 16 సీట్లు ఉన్న టీడీపీ, 12 సీట్లు ఉన్న జేడీయూపై మద్దతు అవసరం. ఈ రెండు పార్టీలు ఎన్నికలకు ముందే ఎన్డీయేలో చేరాయి. అయితే, వీరు ఇప్పుడు ఎన్డీయేలోనే కొనసాగుతారా? ఇండియా కూటమి వైపు మళ్లుతారా ? అనేది చూడాల్సి ఉంది. చంద్రబాబు 2019లో కాంగ్రెస్‌తో పని చేసిన అనుభవం ఉంది. కొన్ని నెలల క్రితం వరకు జేడీయూ అధినేత నితీశ్ ఇండియా కూటమిలోనే ఉన్నారు. కాబట్టి, వీరు ఎన్డీయే కూటమిని వదలడం అసాధ్యం ఏమీ కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**ప్రధానికి తలనొప్పులే**

సంకీర్ణ ప్రభుత్వాలు ఎప్పుడు ఉంటాయో, ఎప్పుడు కూలుతాయో, ఎవరు అలక వహిస్తారో, ఎవరు అవకాశం కోసం ఎదురుచూసి ప్లేట్ ఫిరాయిస్తారో తెలియని పరిస్థితులు ఉంటాయి. ఇలాంటి ఉదంతాలు దేశంలో గతంలో ఉన్నాయి. కూటమిలోని పార్టీల మద్దతు ఎల్లప్పుడూ కలిగి ఉండేలా చూసుకోవడం ప్రధానికి తలనొప్పి వ్యవహారంగా ఉంటుంది. ఉదాహరణకు.. వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్న సమయంలో బీజేపీకి మమతా బెనర్జీ మద్దతు ఉండేది. అయితే, పీఎస్‌యూల మూసివేత పట్ల మమతా బెనర్జీ అలక వహించారు. దీంతో వాజ్‌పేయీ నేరుగా కోల్‌కతా వెళ్లి బుజ్జగించాల్సి వచ్చింది. ఇలాంటి ఉదాహరణలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితులు మళ్లీ వస్తాయా ? లేదా ఈ ఐదేండ్లు సాఫీగా సాగిపోతాయా ? అనేది చూడాల్సి ఉంది.

## బీజేపీపై కాంగ్రెస్ స్ట్రైక్ రేట్ 29 శాతం

- 286 స్థానాల్లో ముఖాముఖి పోరు

న్యూఢిల్లీ, జూన్ 4: సార్వత్రిక ఎన్నికల బరిలో బీజేపీపై కాంగ్రెస్ గెలుపు శాతం (స్ట్రైక్ రేట్) గతంతో పోల్చుకుంటే మెరుగుపడింది. ప్రధాన ప్రత్యర్థిగా బీజేపీతో ముఖాముఖి పోరులో కాంగ్రెస్ స్ట్రైక్ రేటు 2019లో 8.3 శాతం కాగా, 2024 ఎన్నికలనాటికి అది 29శాతానికి పెరిగింది. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 286 స్థానాల్లో ఈ రెండు పార్టీలు ముఖాముఖి తలపడ్డాయి. దీంట్లో బీజేపీ 180 స్థానాల్ని గెలుచుకుంది. కాంగ్రెస్ 83 స్థానాల్ని కైవసం చేసుకుంది. బీజేపీపై కాంగ్రెస్ స్ట్రైక్ రేట్ 29శాతంగా నమోదైంది. ఈసారి కర్ణాటక, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానాల్లో బీజేపీపై కాంగ్రెస్ మెరుగైన ఫలితాల్ని అందుకుంది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ స్ట్రైక్ రేట్ కేవలం 8.3శాతానికి పరిమితమైంది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో 370 స్థానాల్లో ఇరు పార్టీలు ముఖాముఖి పోటీపడ్డాయి. దీంట్లో కేవలం 36 స్థానాల్ని (స్ట్రైక్ రేట్ 9.7శాతం) కాంగ్రెస్ గెలుచుకున్నది.

## నేడు ఇండియా కూటమి భేటీ

న్యూఢిల్లీ: లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఇండియా కూటమి నేతలు ప్రభుత్వ ఏర్పాటు గురించి చర్చించబోతున్నారు. వీరంతా బుధవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశం కాబోతున్నారు. పాత మిత్ర పక్షాలైన జేడీయూ, టీడీపీలను తమ కూటమిలోకి మళ్లీ ఆహ్వానించడం గురించి వీరు చర్చిస్తారని సమాచారం. ఈ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, శరద్ పవార్, మమత బెనర్జీ, ఎంకే స్టాలిన్, చంపై సోరేన్, ఉద్ధవ్ ఠాకరే, అఖిలేశ్ యాదవ్, సీతారాం ఏచూరి, డీ రాజా తదితరులు హాజరవుతారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.



రాజన్న సిరిసిల్ల జిల్లా మల్యాలలో ఈదురుగాలులకు ఎగిరిపోయిన రేకుల షెడ్డు



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని పవర్‌హౌస్ కాలనీలో సింగరేణి క్వార్టర్‌పై కూలిన భారీ వృక్షం

## కుప్పకూలిన సుఖోయ్.. పైలట్లు సురక్షితం

ముంబై: భారత వాయు సేన (ఐఏఎఫ్) యుద్ధ విమానం సుఖోయ్ మంగళవారం మహారాష్ట్రలోని నాసిక్, షిరస్‌గావ్ గ్రామం వద్ద కూలిపోయింది. నాసిక్ రేంజ్ స్పెషల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ డీఆర్ కరాలే తెలిపిన వివరాల ప్రకారం, వింగ్ కమాండర్ బోకిల్, సెకండ్ ఇన్ కమాండ్ బిశ్వాస్ ఈ విమానాన్ని నడిపారు. స్వల్పంగా గాయపడిన వీరిద్దరినీ హెచ్‌ఏఎల్ హాస్పిటల్‌కు తరలించారు. మంగళవారం మధ్యాహ్నం 1.20 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. విమానంలో చెలరేగిన మంటలను అదుపు చేశారు.



# ఈదురుగాలుల బీభత్సం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పిడుగుపడి ఇద్దరి మృతి**

**కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎగిరిపడ్డ రేకుల పైకప్పులు**

**నేలకూలిన భారీ వృక్షాలు.. నిలిచిన విద్యుత్తు సరఫరా**

మల్హర్/పలిమెల/కరీంనగర్ నెట్‌వర్క్, జూన్ 4: జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంగళవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించింది. పిడుగుపాటుకు గురై ఇద్దరు మృతి చెందారు. బలమైన ఈదురుగాలులకు పెద్ద పెద్ద వృక్షాలు నేలమట్టమయ్యాయి. ఇండ్లపై ఉన్న రేకుల పైకప్పులు ఎగిరిపడ్డాయి. పలు చోట్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామానికి చెందిన నేరేడుగొమ్మ మలహల్‌రావు (52) తన ఆయిల్ పామ్ తోట వద్దకు వెళ్లాడు. ఇంతలో ఈదురుగాలులకు ఒక్కసారిగా పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి కావస్తున్నా మలహల్‌రావు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తోట వద్దకు వచ్చి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. అలాగే పలిమెల మండలంలోని నీలంపల్లికి చెందిన వాసం పద్మ (45) మరికొందరు మహిళలతో కలిసి గోదావరి నదిలో చేపలు పట్టేందుకు వెళ్లింది. ఉరుములు, మెరుపులతో వాన పడుతుండటంతో ఇంటికి పరుగెత్తుకుంటూ వస్తుండగా పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కొడుకులున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈదురుగాలుల వర్షానికి భారీ వృక్షాలు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో దాదాపు గంటపాటు ఉరుములు, మెరుపులు రావడంతో నగరవాసులు భయాందోళనకు గురయ్యారు. గోదావరిఖనిలోని పవర్ హౌస్ కాలనీలో సింగరేణి క్వార్టర్(టీ2-213)పై భారీ వృక్షం పడి ఇల్లు ధ్వంసమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగాపూర్‌లో రైతు కొలకాని రాజయ్య వ్యవసాయ పనులు ముగించుకొని పశువుల పాక ముందున్న చెట్టుకు ఎద్దును కట్టేశాడు. ఈదురుగాలుల వర్షానికి ఒక్కసారిగా చెట్టు విరిగి ఎద్దుపై పడటంతో అతడి కండ్ల ముందే మృత్యువాత పడింది. వీర్నపల్లి మండలం బాబాయిచెరువు తండాలో పిడుగుపడి భూక్యాజగన్‌కు చెందిన గడ్డివాము దగ్ధమై రూ.20 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్‌లోని సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంతంలో భారీ మర్రి చెట్టు నేలకూలగా కరెంట్ సరఫరా నిలిచిపోయింది. సిరిసిల్ల పట్టణంలో సుమారు గంటకుపైగా కురిసిన వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి.

## తల్లి అంత్యక్రియల్లో రాధాకిషన్‌రావు

### కోర్టు అనుమతితో పాల్గొన్న మాజీ డీసీపీ

జనగామ, జూన్ 4 (నమస్తే తెలంగాణ): ఫోన్ ట్యాపింగ్ కేసులో చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు కోర్టు అనుమతితో మంగళవారం జనగామ జిల్లా చిల్పూరు మండలం పల్లగుట్టలో జరిగిన తల్లి అంత్యక్రియలకు హాజరయ్యారు. ఆయన తల్లి పొట్లపల్లి సరోజనాదేవి (99) అనారోగ్యంతో సోమవారం కరీంనగర్‌లో మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని స్వగ్రామం పల్లగుట్టకు తరలించారు. తల్లికి చిన్న కుమారుడు తలకొరివి పెట్టాలన్న సంప్రదాయాన్ని గౌరవించి కడసారి చూపులకు అనుమతించాలని రాధాకిషన్‌రావు తరఫున న్యాయవాది కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో రెండురోజుల తాత్కాలిక బెయిల్ అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రాధాకిషన్‌రావును పోలీసు ఎస్కార్ట్‌తో సోమవారం రాత్రి పల్లగుట్టకు తీసుకొచ్చారు. తల్లి అంత్యక్రియలకు సంబంధించి మినహా ఇతర అంశాల గురించి బంధుమిత్రులు సహా ఎవరితోనూ మాట్లాడకుండా పోలీసు ఎస్కార్ట్ సిబ్బంది కట్టడి చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు తల్లి అంత్యక్రియలు పూర్తయిన తర్వాత సాయంత్రం 5 గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు.



పల్లగుట్టలో తల్లి అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు



కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్. చిత్రంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

## పొన్నం నోరు అదుపులో పెట్టుకో

- ప్రజల కోసం పనిచెయ్.. వ్యక్తిగత దూషణలొద్దు
- మాజీ ఎంపీ వినోద్‌కుమార్

కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 4: మంత్రి పదవిలో ఉన్న పొన్నం ప్రభాకర్ హుందాగా వ్యవహరించాలని, నోరు అదుపులో పెట్టుకోవాలని బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్ సూచించారు. తెలంగాణ కోసం ఉద్యమించిన తనపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని మండిపడ్డారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, కరీంనగర్ నుంచి ఎంపీగా రెండోసారి గెలిచిన బండి సంజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. తన కోసం ఐదు నెలలుగా కరీంనగర్ ప్లారమెంట్ నియోజకవర్గంలో పనిచేసిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ఉండటంతోనే ప్రజలు జాతీయ పార్టీలను పరిగణనలోకి తీసుకొని ఓట్లు వేశారని పేర్కొన్నారు. రామాలయం కట్టిన అయోధ్యలోనే బీజేపీ ఓడిపోయిందని గుర్తుచేశారు. సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

MASS KA DAS RAMPAGE నేడే చూడండి




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర-కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి 70ఎంఎం- కాప్రా 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.00,12.35,3.10,5.50 8.25,11.00PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.20,1.25,4.30,7.35,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,1.25,4.30,7.35,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.25,4.30,7.35,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,1.05,4.10,7.15,10.20
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.20,1.25,4.30,7.35,10.40
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.20,1.25,4.30,7.35,10.40
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.30,1.35,4.40,7.45,10.50
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.30,1.45,4.40,7.45,10.50
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.001.20,4.40,7.35,10.55
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.00,1.20,4.50,7.35,10.55
Cinépolis డి.ఎస్.ఎల్ ఎ/సి - ఉప్పల్ 10.00,1.20,4.50,7.35,10.55
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.20,4.55,7.35,10.55
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 10.00,1.20,4.55,7.35,10.55
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,1.50,8.00,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.20,1.20,4.20,7.20,10.20
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20,1.20,4.20,7.20,10.20
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.30,1.30,4.30,7.30,10.30
లక్ష్మినరసింహ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.201.25,4.30,7.35,10.40
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.15,4.20,7.25,10.30
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.201.25,4.30,7.35,10.40
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 10.20,1.25,4.30,7.35,10.40
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.30,1.35,4.40,7.45,10.50
ఎఎంఆర్ - మౌలాలి 10.00,11.00,1.00,2.00,4.00 5.00,7.00,8.00,10.00,11.00
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.30 1.30,4.30,7.30,10.00,10.30
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,10.30,1.30,4.30, 5.15,7.30,10.30,10.55
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40 1.40,4.40,7.30,10.35
TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్ 10.50,1.45,4.40,7.40,10.40
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00,1.45,4.30,7.30,10.30
సినీప్లానెట్ - కొంపల్లి 10.40 1.35,4.30,7.25,10.20
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.20 1.10,4.15,7.15,7.30,10.15
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.25
ASIAN రాధిక - కాప్రా 10.40 1.35,4.30,7.25,10.20
జెపి ఎ/సి - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.35,7.30,10.25
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.40,1.35,4.35,7.40,10.45

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
తాళ్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.15,9.15
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,2.30,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
ముక్తా 35 ఎ/సి - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.00,6.00,9.00
నర్తకి ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ ఎ/సి- శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - హాలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శెట్టిసినిమాస్ - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

IT'S NOT A HORROR THRILLER IT'S NOT A HORROR COMEDY IT'S A PURE LOVE STORY




సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర-కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి
Enjoy 4k Laser Projection and Dolby Atmos Surround System
11.30,2.45,6.30,9.45
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.40,3.55,8.30,10.50
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 2.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40,7.50PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.00,8.05PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.25,7.40,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 2.00,10.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 2.05,7.50PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 2.20,8.05PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.45PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 2.30,10.45PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.50,10.30PM
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 1.20,7.25PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 11.15,8.00PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.40,10.40PM
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 4.5510.00PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.50,10.35PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నర్ 1.50PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 2.10,8.00PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.10,8.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00PM
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.30PM
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.15,9.15PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 2.00,10.30PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 4.20,7.30PM
లక్ష్మినరసింహ - మియాపూర్ 1.00PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 2.00,7.50PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.20,7.10,10.10PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 4.50,10.40PM
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 11.00,7.50,10.50PM
INOX అశోక - వై.జంక్షన్ 1.45,10.20PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.30,4.00,8.00PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.30,1.15,7.15,10.20
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - అమీర్‌పేట్ 4.30PM
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 2.45PM
ఎఎఎ - అమీర్‌పేట్ 1.15.4.25.7.30PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.30,7.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 7.30PM
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 4.40PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 4.30PM
జెపి ఎ/సి - చందానగర్ 1.30,7.25PM
ASIAN ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 7.35PM
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.25,10.35PM
GPR జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 4.15PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.30,10.30PM

వెంకట్రామ ఎ/సి - వరంగల్
పివిఆర్ యస్2 - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
SVC శ్రీతిరుమల - ఖమ్మం
ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్
SVC విజయ్ - నిజామాబాద్
పివిఆర్ వేణు ఎ/సి - నిజామాబాద్
ఏషియన్ గీతా - నిజామాబాద్
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
విశ్వరూప - కొత్తగూడెం
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా ఎ/సి - కరీంనగర్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
ఏషియన్‌ప్రియా 70 - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - పిట్లం
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
శ్రీనివాస 70 ఎ/సి - వనపర్తి
SVC సినిమాస్ ఎ/సి - గద్వాల్
విట్రోస్ 70 ఎ/సి - మిర్యాలగూడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
బాలాజీ ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
విష్ణురామ్ 70 ఎ/సి - కోదాడ
పద్మావతిపిక్చర్‌ప్యాలెస్ - దామరచర్ల
SVC సినిమాస్ - మంచిర్యాల
ఏషియన్ బాలాజీ ఎ/సి - సిద్దిపేట్
మిరజ్ ఎ/సి - రాయచూర్